క్లుప్తంగా

జోరుగా జలజీవన్ పనులు



పనులను పరిశీలిస్తున్న భాగ్యలక్ష్మి

జి.సిగడాం: మండలంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి చెప్పారు. ఇందులో భాగంగా జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 30 కోట్ల 34 లక్షల పది వేలతో పనులు శరవేగంతో చేపడుతున్నామన్నారు. జగన్నాథపురం, పాలఖండ్యాం గ్రామాల్లో జరుగుతున్న పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడం ద్వారా పూర్తిస్థాయిలో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్పంచ్ ధారబోయిన రెయిమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్.వెంకటఅప్పారావు, ధర్మారాజ్, పంచాయతీ కార్యదర్శి రాజా రమేష్ ఉన్నారు.

భూములు ఆక్రమిస్తున్నారని ఆవేదన



ఆక్రమణ స్థలం వద్ద సర్వేశ్వరపురం గ్రామస్తులు

జి.సిగడాం: సర్వేశ్వరపురం గ్రామంలోని వాగులు, గెడ్డలను కొంతమంది ఆక్రమించారని గ్రామస్తులు బుధవారం ఆవేదన చెందారు. విజయనగరం జిల్లా బొండపల్లి, జి.సిగడాం మండలం సర్వేశ్వరపురం సరిహద్దులో ఉన్న ప్రభుత్వం భూములను బొండపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యరాజు ఆక్రమించి స్తంభాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దీంతో తమ పంట పొలాలకు సాగునీరు రావడం కష్టంగా మారిందని సర్వేశ్వరపురం గ్రామానికి చెందిన గుడివాడ నాగేశ్వరావు, ముత్యాలు, సూర్యారావు, రామారావు, ఈసరి తవిటిరాజు, నక్క ప్రసాద్, గుడివాడ రాంబాబు, చీడి సుబ్బారావు, గుడివాడ జాను, దమరసింగి అదినారాయణ చెప్పారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

నేడు తండేవలస, ఎస్ఎస్‌వలసలో 'జగనన్న సురక్ష'

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని ఎస్ఎస్‌వలస, తండేవలస గ్రామాల్లో 'జగనన్న సురక్ష' కార్యక్రమం బుధవారం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో రఘు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ఎస్ఎస్‌వలసలో, పది గంటలకు తండేవలసలో జరగనున్న కార్యక్రమంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొంటారన్నారు. ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఉద్యోగంలో ఉన్నంత కాలం సేవలు సక్రమంగా అందించి ప్రభుత్వానికి మంచి పేరుతీసుకొచ్చేలా చేశామని ఖజానాశాఖ ఉపసంచాలకులు రవికుమార్ అన్నారు. విశ్రాంత జీవితంలో ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాకుళం ఖజానా విశ్రాంత ఉద్యోగుల 16 వార్షికోత్సవాన్ని పట్టణంలోని బలివాడ రామారావు స్వగృహంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు నాగరాజు, ముత్యాలరావు, రంగయ్య. ఎం.నాగేశ్వరరావు తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రం మార్పుపై అధికారుల ఆలోచన



నాయకులతో చర్చిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తపేట గ్రామం నుంచి 288 పోలింగ్ కేంద్రాన్ని ముద్దాడ మార్పు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేశారు. ముద్దాడ ఓటర్లు కొత్తపేట వెళ్లి ఓట్లు వేయవల్సి వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ముద్దాడ గ్రామాన్ని తహసీల్దార్ వై.సత్యనారాయణ బుధవారం సందర్శించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బెండు ఆదిలక్ష్మి, సర్పంచ్ ముద్దాడ శంకర్ సమస్య వివరించారు. దీంతో పోలింగ్ కేంద్ర మార్పుపై ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తహసీల్దార్ వివరించారు. ఓటర్ల సంఖ్య, పోలింగ్ కేంద్రం దూరం వంటివి పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

సామాన్యులకు తోడుగా 'జగనన్న సురక్ష'

- రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సామాన్యులకు తోడుగా జగనన్న సురక్ష కార్యక్రమం నిలుస్తోందని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గతంలో నిస్సహాయులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే వెనుకడుగు వేసేవారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాలనను స్థానికం చేయడంతో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించేందుకు వలంటీర్లు కృషి చేస్తుండడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో పెద్దరెల్లివీధికి చెందిన సచివాలయ పరిధిలో 'జగనన్న సురక్ష'కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచితంగా 11 రకాల సేవలను అందించేందుకు ఇటువంటి మహోత్తరమైన కార్యక్రమం నిర్వహించడంపై ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని చెప్పారు. దేశమంతా ఏపీ రాష్ట్ర పాలననే అనుసరించేందుకు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఒకప్పుడు విమర్శించే ప్రభుత్వాలు ఇప్పుడు ఏమి మాట్లాడాలో తెలియడం లేదన్నారు. రాజన్న రాజ్యంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుకుంటున్నారన్నారు. పేదల కన్నీళ్లు తుడవాలి, ఆకలి తీర్చాలి, వారికి తోడుగా ఉండాలన్న సంకల్పంతో 98 శాతం పథకాలు ప్రజలకందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. నగరంలో పొట్టిశ్రీరాములు మార్కెట్‌ను అభివృద్ధి చేశామని, రిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించామన్నారు. అలాగే ఆరు అర్బన్‌హెల్త్‌సెంటర్లు, డ్రైనేజీని నిర్మించామని చెప్పారు. రెల్లివీధి ప్రజలు నాతోనే ఉన్నారని.. మీకు ఎల్లప్పుడు నా సేవలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో కమిషనర్ చల్ల ఓబులేసు, కళింగకోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, తహసీల్దార్ వెంకటరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, నాయకులు సాధు వైకుంఠరావు, ఎం.వి.స్వరూప్, కోణార్క్ శ్రీను, చల్ల శ్రీను, మండవిల్లి రవి, డాక్టర్ పైడి మహేశ్వరరావు, భైరి మురళి, జలగడుగుల శ్రీనివాస్, తెలుగు రమేష్, ఖాన్ పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వమిది

గార: పేద ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందజేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రాష్ట్రంలో నడుస్తున్నది పేదల ప్రభుత్వమన్నారు. ఎంపీపీ గొండు రఘురామ్ ఆధ్వర్యంలో శాలిహుండం-2 సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఇంటికి అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. వలంటీర్లు సచివాలయ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు పథకాలు చేరువయ్యేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఎలాంటి పరిస్థితిలో కూడా అర్హులు నష్టపోకూడదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు పేదలకు శతశాతం న్యాయం చేకూరేలా జగనన్న సురక్ష పథకం అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్లంగి ఆరుద్ర, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, తహసీల్దార్ జెన్ని రామారావు, ఈవోపీఆర్‌డీ బి.శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కొయ్యాన నాగభూషణం, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, నాయకులు పీస గోపి, మార్పు పృథ్వీరాజ్, సుగ్గు మధురెడ్డి, మళ్ల నారాయణమూర్తి, తమ్మిన అప్పలరాజు పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలన : ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పాలఖండ్యాం, టంకాల దిగ్గివలస గ్రామ సచివాలయల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సచివాలయాల్లో ఎటువంటి రుసుము చెల్లించకుండా 11 రకాల ధ్రువత్రాలను అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతి పథకం పేదలకు అందాలని, ఎవ్వరైనా అర్హులు ఉండి ఏ కారణం చేతనైనా అందకపోతే సంబంధిత గ్రామ వలంటీరు, సచివాలయం సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. పార్టీలకు అతీతంగా..అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివన్నారు. సంక్షేమ పథకాల అమలులో నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే నగదును జమచేసి దళారీ వ్యవస్థకు చెక్ పెట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీప మీసాల సత్యవతి, మండల ప్రత్యేకాధికారి బీవీ ప్రసాదరావు. తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీవో నిశ్చల, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, సర్పంచులు ధారబోయిన రెయిమ్మ, టంకాల జగన్‌మోహిని, విక్రం కోటిబాబు, గేదెల మల్లిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు గేదెల నారాయణరావు, వ్యవసాయసలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీలు మీసాల సాధ్వీమణి, తోలేటి వెంకటరావు, నాయకులు బత్తుల సన్యాసిరావు, టంకాల రామకృష్ణ, పిల్లల శివకుమార్, ఇ.గోవిందరావు, టంకాల సత్యన్నారాయణ, ధారబోయిన వెంకటఅప్పారావు, రాయపురెడ్డి సూర్యనారాయణ, టంకాల రధానాయుడు, శ్రీనివాసరావు, ధర్మారాజు, డీటీ ఎస్.నిర్మల, బగాది భాగ్యలక్ష్మి , ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీవో చోళ్ల సత్యన్నారాయణ పాల్గొన్నారు.



జి.సిగడాం: టంకాల దిగ్గివలసలో ధ్రువ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



గార: ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రఘురామ్, అధికారులు

పేదవాడికి అండగా ప్రభుత్వం

గార: పేదవాడికి అండగా జగనన్న ప్రభుత్వముందని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. గొంటి పంచాయితీలోని దీపావళిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అర్హులకు అనేక పథకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం పలువురికి వివిధ ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ రమణయ్య, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్‌జీవీవీ ప్రసాదరావు, సర్పంచ్ చల్ల శ్రీనివాసరావు, శిమ్మ ధర్మరాజు, కోట రామారావు పాల్గొన్నారు.

క్షణాల్లో ధ్రువీకరణ పత్రాలు

రణస్థలం: అర్హులైన లబ్ధిదారులందరికీ జగనన్న సురక్ష పథకం ద్వారా సంక్షేమ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు క్షణాల్లో అందజేయడం జరుగుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బంటుపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 సేవలు సత్వరమే అందుతున్నాయన్నార. తద్వారా ప్రజలకు కార్యాలయల చుట్టు తిరిగే బాధలు తప్పాయని చెప్పారు. ఇది చాలా మంచి కార్యక్రమమని.. ప్రతి ఒక్క కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నార. భూములకు సంబంధించి ఒన్-బీ, అడంగల్, మ్యూటేషన్లు రైతులకు సకాలంలో అవుతున్నాయన్నారు. అలాగే విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు, సంక్షేమ పథకాలు అన్నీ శరవేగంగా అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేకాధికారిణి ఎం.సుమబాల, మండల ప్రత్యేకాధికారి బి.హెచ్.దుర్గారావు, తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, ఈవోపీఆర్‌డీ ఎ.ప్రభాకర్, డీటీ సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి బుజంగరావు, పాశపు ముకుంద పాల్గొన్నారు.



రణస్థలం: బంటుపల్లిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న కిరణ్‌కుమార్

సంక్షేమ పథకాలతో ఇంటింటా సంతోషం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- జీరుపాలెంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

రణస్థలం:

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటా సంతోషం నెలకుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జీరుపాలెం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. ప్రభుత్వ పథకాలను తెలియజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. కాలువలు మంజూరు చేయాలని, సగంలో నిలిచిపోయిన రోడ్డును పూర్తి చేయాలని స్థానికులు కోరగా.. ఈ పనులు అతిత్వరలో చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. నిరంతరం ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, పిల్ల ఆనందరావు పాత్రుడు, రాయపురెడ్డి భుజంగరావు, బడి రాంబాబు, మైలపల్లి కామరాజు, మహంతి చినరామినాయుడు, మహిళ అధ్యక్షురాలు గురాన మానస, జీరుపాలెం సర్పంచ్ మాగుపల్లి రమ్య, ఎంపీటీసీ సభ్యురాలు మైలపల్లి లక్ష్మి, గ్రామ నాయకులు మాగుపల్లి రాముడు, ప్రేమ్ కుమార్, కామరాజు యర్రయ్య, చిన్న, వాసుపల్లి పోలివాడు, రాయితి మహందాత, తోటయ్య, సూరాడ శ్రీను, కైలేష్, కేసం అప్పన్న, తాతారావు, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

గర్భిణులు, పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

లావేరు: గర్భిణులు, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బంది సూచించారు. లావేరు పీహెచ్‌సీ పరిదిలోని పలు గ్రామాల్లో బుధవారం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏఎస్ఎంలు, వైద్య సిబ్బంది గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. వారి హెల్త్ కార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

11న అసిరితల్లి అమ్మవారి ఆవేటి వారాలు

అరసవల్లి: అరసవల్లి గ్రామ దేవత అసిరితల్లి అమ్మవారి ఆవేటి వారాల సంబరాలు ఈ నెల 11న జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి అమ్మవారి సంబరం మొదలవుతోందన్నారు. అరసవల్లి గ్రామంతో పాటు ఆదిత్యనగర్ కాలనీ, కాజీపేట, కామేశ్వరినగర్, తెలుగు ముసలయ్యకాలనీ, కొయ్యాన కన్నయ్య కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ వాసులంతా మొక్కులు చెల్లించుకుని, ముర్రాటలను సమర్పించి..అమ్మవారికి చల్లదనం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామస్తుల్లో ముఖ్యులు, పెద్దలు స్థానిక నీలమ్మ గుడి వద్ద రామాలయంలో సమావేశమై పలు నిర్ణయాలను తీసుకుని ఏర్పాట్లపై సమీక్షించుకున్నారు.

19 నుంచి సంపూర్ణ రామాయణ పారాయణ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చేపలవీధి కూడలిలో ఉన్న అనంత భారతి ఆర్ష విజ్ఞాన వాటికా ఆధ్వర్యంలో సామూహిక, అఖండ, సంపూర్ణ శ్రీమద్రామాయణ పారాయణ మహోత్సవాలు ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు భాస్కరభట్ల శ్రీరామశర్మ తెలిపారు. 72 గంటల పారాయణలో ఏడు కాండలు పారాయణలను కృష్ణాజిల్లా శ్రీరంగాపురం పట్టణానికి చెందిన పి.టి.జి.వి.రంగాచార్యులు, విజయనగరం పట్టణానికి చెందిన డాక్టర్ కట్టమూరి చంద్రశేఖరం, తాను చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే పలు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ముగ్గురికి నియామక పత్రాలు అందజేత

ఎచ్చెర్ల క్యాంపస్: ముగ్గురు వలంటీర్లను అధికారులు ఎంపిక చేశారు. భగీరథపురం సచివాలయం పరిధి కేంద్రానికి కొయ్యాన మల్లేశ్వరి, రమాదేవి, కొయ్యాం సచివాలయం పరిధిలో సీరపు రమణలు వలంటీర్లుగా ఎంపికయ్యారు. వీరికి ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి నియమక పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వా నితులు మురళీధర్ బాబా, నాయకులు పాల్గొన్నారు.



వాలంటీర్ నియామక పత్రం అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎమ్మెల్యే పరామర్శ

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గొర్లె కన్నయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం పరామర్శించి సానుభూతి తెలియజేశారు. స్థానిక నాయకుడు డొంక వెంకటరమణ ఉన్నారు.

నేడు పెంపుడు కుక్కలకు టీకాలు

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఎచ్చెర్ల పశు వైద్యశాలలో గురువారం రాబిస్ టీకాలు వేయనున్నట్లు వైద్యాధికారి వి.రమణ తెలిపారు. పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు



పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని ధర్మశాస్తా దేవాలయంలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్రనామార్చనలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా గణపతి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎల్.నందికేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు సెక్షన్ డీ-4 కార్యాలయం ప్రారంభోత్సవం

అరసవల్లి: నగరంలో ఇటీవల విద్యుత్ శాఖ పరంగా చేపట్టిన చర్యల్లో భాగంగా కొత్తగా డీ-4 సెక్షన్‌ను మంజూరు చేసింది. స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఉన్న డీ-2 సెక్షన్ కార్యాలయంలోనే ఒక భాగంలో డీ-4 సెక్షన్‌ను గురువారం ఉదయం ఆపరేషన్స్ ఈఈ బయ్యన్నాయుడు ప్రారంభించనున్నారు. కొత్త సెక్షన్ పరిధిలో కొత్తరోడ్డు నుంచి డేఅండ్‌నైట్ కూడలి వరకు, బలగ, ఆదివారంపేటతో పాటు గుజరాతిపేట, పీఎన్ కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ సేవలు అందనున్నాయి. ప్రస్తుతం టౌన్ డిప్యూటీ ఈఈగా పనిచేస్తున్న బగ్గు రాంబాబును డి-4 ఏఈగా ఇన్‌చార్జి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 8 జేఎల్ఎం పోస్టులు, రెండు లైన్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు కూడా ఇదే సెక్షన్‌కు కేటాయిస్తూ ఎస్ఈ ఎల్.దైవప్రసాద్ చర్యలు చేపట్టారు. గురువారం నుంచి జిల్లా కేంద్రంలో నాలుగు సెక్షన్ల ద్వారా విద్యుత్ వినియోగదారులకు సేవలందనున్నాయి.

జీవాలకు నట్టల నివారణ మందు

లావేరు:

గొర్రెలు, మేకలకు సోకే వ్యాధులపై పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని గురుగుబిల్లి రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జి వెటర్నరీ అసిస్టెంట్ జి.లక్ష్మీకాంతం అన్నారు. గురుగుబిల్లి గ్రామంలో డీవార్మింగ్ కార్యక్రమంలో భాగంగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును బుధవారం వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవాలకు నట్టల నివారణ వ్యాధితో పాటు పలు రోగాలు సోకుండా ముందుగానే టీకాలు, మందులు వేయించాలన్నారు.



మేకకు మందును వేస్తున్న దృశ్యం

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సాయం

లావేరు:

గుమడాం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు పంచాయతీ ఉప సర్పంచ్ దురగాసి ధర్మారావును కమిటీ సభ్యులు బుధవారం కలిసి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. స్పందించిన ఆయన 25 వేల రుపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని కమిటీ సభ్యులు తీటి తాడు, బిర్లంగి తాడు, బిర్లంగి గొల్ల, నర్సింగులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగిడి లక్ష్మణరావు, మీసాల నాగరాజు పాల్గొన్నారు.



కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న ధర్మారావు

వివాహిత అదృశ్యం

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద మంగళవారం సాయంత్రం ఓ వివాహిత అదృశ్యమైనట్లు శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పప్పల శ్రీనివాసరావు పేర్కొన్నారు. పర్లాకిమిడికి చెందిన కోట కేశవరావు తన భార్య స్వాతి(31) వైద్య పరీక్షల నిమిత్తం మంగళవారం ఉదయం విశాఖపట్నం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యం చేయించుకుని తిరిగి సాయంత్రం ఐదు గంటలకు శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్సులో దిగారు. ఈలోపు టీ తాగేందుకు కేశవరావు ఓ దుకాణం వద్ద భార్యను ఉంచి వెళ్లారు. మానసిక వైకల్యం కొంత మేర ఉన్న స్వాతి తిరిగి వచ్చి చూసే సరికి లేకపోవడంతో పరిసరాల్లో భర్త వెతికినా ఆచూకీ దొరకలేదు. ఈ మేరకు బుధవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



కోట స్వాతి

శిష్టకరణాలను ఓబీసీలో చేర్పించాలి

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): శిష్టకరణాలను ఓబీసీలో చేర్చేలా పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావనకు తేస్తానని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు హామీనిచ్చినట్లు శిష్టకరణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం విశాఖపట్నంలో ఎంపీ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల జాతీయ కమిషన్‌కు లేఖ రాసి ఆమోదం పొందేలా చేస్తానన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పావని, మూర్తి, సదాశివుని లక్ష్మణరావు, ప్రభాకర్‌దాసు, శాలివాహన, పి.వి.ప్రసాదరావు, కె.వి.రమణ, తుంబలి ప్రసాదరావు, డి.కృష్ణ, సాలూరి మోహనరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ నరసింహారావుకు వినతిపత్రం అందిస్తున్న పోలుమహంతి

వంశధార కాలువలో పూడికతీత పనులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

శ్రీకాకుళం మండల పరిధిలోని వంశధార కుడి కాలువలో పూడికతీత పనులను సర్కిల్ పరిధిలోని జేఈ మురళి చేయించారు. రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తుగా ఉపాధిహామీ పనుల్లో భాగంగా పూడిక తీతపనులు చేయిస్తున్నారు. పేరుకుపోయిన గుర్రపుడెక్క, గడ్డి వంటివి తొలగించారు. లంకాం నుంచి మునసబుపేట వరకు ఏడు కిలోమీటర్ల మేర పూడికలు తీశారు. పూడికలు తీయడం వల్ల గార మండలంలో శివారు ఆయకట్టుకు సాగునీరందే అవకాశం ఉంది.



పూడికలు తీయిస్తున్న దృశ్యం